# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## జాతీయ వార్తలు

తేదీ: 31-05-2025 సమయం : రాత్రి 8 గం. 30 ని. లు

## ముఖ్యాంశాలు

- ఆపరేషన్ సిందూర్‌తో దేశరక్షణలో మహిళల సామర్థ్యాన్ని ప్రపంచమంతా చూసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు.
- రక్షణ రంగంలో స్వావలంబన కారణంగా భారతదేశం ప్రపంచంలోని అదిపెద్ద ఆయుధ ఎగుమతిదారుగా నిలిచిందని రక్షణ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ తెలిపారు.
- వంట నూనెల ముడి సరకు మీద ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీని 10 శాతానికి కేంద్ర ప్రభుత్వం తగ్గించింది.
- ఆపరేషన్ షీల్డ్ లో భాగంగా గుజరాత్ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఈ రోజు సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించారు.

= = = = = = = = = = = = = = = = = = = =

నారీశక్తి దేశభద్రతకు కవచంగా మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కొనియాడారు. దేశరక్షణలో మహిళల సామర్థ్యాన్ని ఇప్పుడు ప్రపంచమంతా చూస్తోందని అన్నారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్‌లో ఈరోజు పాల్గొన్న ప్రధానమంత్రి ఇండోర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ కారిడార్లను దృశ్య మాధ్యమం ద్వారా వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. మరి కొన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫైటర్ జెట్లు మొదలుకొని ఐఎన్ఎస్ విక్రాంత్ వరకు మహిళా అధికారులు భారత రక్షణ దళంలో తమ సామర్థ్యాన్ని చాటుతున్నారని గుర్తు చేశారు. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కానీ.. సీమాంతర ఉగ్రవాదం కానీ.. భారత మహిళలు దేశభద్రతకు కవచంగా మారారని ప్రధానమంత్రి పేర్కొంటూ..

(వాయిస్ 35 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = =

ప్రపంచంలోని తొలి 25 ఆయుద ఎగుమతిదారుల్లో భారత్ ఒకటిగా నిలిచిందని రక్షణ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ తెలిపారు. ఢిల్లీలో ఈ రోజు జరిగిన రక్షణ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2015లో భారతదేశం అతిపెద్ద ఆయుధాల దిగుమతిదారునిగా ఉండగా, నేడు అతి ముఖ్యమైన ఎగుమతిదారుగా మారిందన్నారు. 2047 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థను 32 ట్రిలియన్ డాలర్లకు చేర్చడానికి రక్షణ శాఖలో వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తికి స్వావలంబన అవసరమని ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా రక్షణ శాఖ కొనుగోళ్ల సమయ పరిమితిని గణనీయంగా తగ్గించిందని తెలిపారు. దాంతో సైనిక పరికరాల కొనుగోలులో చాలా సమయం ఆదా అవుతుందన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = =

కొబ్బరి నూనె, సోయాబీన్ నూనె ఇతర వంట నూనెల ముడి సరకుపై ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీని 10 శాతానికి కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. దీని వలన వంట నూనెల విక్రయ ధరలు అందుబాటులోకి వస్తాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ మేరకు నోటిఫికేషన్‌ను ఆర్థిక శాఖ జారీ చేసింది. దాంతో ఈ నిర్ణయం వెంటనే అమలులోకి వచ్చింది. భారతదేశం వంట నూనె అవసరాలను 50 శాతం కంటే ఎక్కువగా దిగుమతి చేసుకుంటోంది. భారతదేశం 2023-24 మార్కెటింగ్ సంవత్సరంలో 159 లక్షల టన్నుల ఆహార నూనెలను దిగుమతి చేసుకుంది. ఇది 1.32 లక్షల కోట్ల రూపాయలు విలువగలదిగా అధికార వర్గాలు తెలిపాయి. అదే విధంగా భారత్ కొబ్బరి నూనెను మలేసియా ఇండోనేషియా నుండి, సోయాబీన్ నూనెను బ్రెజిల్ అర్జెంటీనా నుండి దిగుమతి చేసుకుంటోందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

= = = = = = = = = = = = = = = = = = = = =

ఆపరేషన్ షీల్డ్ లో భాగంగా గుజరాత్ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో, ఈ రోజు సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించారు. కుచ్, బనాస్కంఠ, పటాన్ సరిహద్దు ప్రాంతాలలో వీటిని చేపట్టారు. అత్యవసర పరిస్థితులలో పౌరులు తమను ఎలా రక్షించుకోవాలన్నది ఈ మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్లాక్ అవుట్ రిహర్సల్ కూడా నిర్వహించారు. దీని వల్ల పౌరులు కీలక సమయాలలో అప్రమత్తంగా ఉండాలన్న సందేశం అందించినట్లు అయిందని అధికార వర్గాలు తెలిపారు.

= = = = = = = = = = = = = = = = = = = = =

అహిల్యా బాయి హోల్కర్ భారతీయ సంప్రదాయాన్ని సంస్కృతిని కాపాడటం కోసం పని చేసిన సామాజిక సంస్కర్త అని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జే.పి. నడ్డా పేర్కొన్నారు. రాజస్థాన్ లోని జైపూర్ లో ఈ రోజు జరిగిన అహిల్యా బాయి హోల్కర్ 3వ శత జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సామాజిక న్యాయం కోసం పోరాడిన వీర వనిత అహిల్యా బాయి హోల్కర్ అని కొనియాడారు. ఆమె స్ఫూర్తిని అందరూ తీసుకోవాలని సూచించారు.

= = = = = = = = = = = = = = = = = = = = =

ఇండిగో విమానయాన సంస్థ తుర్కియే ఎయిర్‌లైన్స్‌తో తన లీజు ఒప్పందాన్ని మూడు నెలలలో ముగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. తురికీయే ఎయిర్‌లైన్స్ నుంచి రెండు బోయింగ్ 777 విమానాలను అద్దెకు తీసుకుని నడిపిస్తున్న ఇండిగో ఒప్పందం ఈరోజుతో ముగుస్తోంది. ఇండిగో సంస్థ భారత పౌర విమానయాన శాఖ నుంచి ఆరు నెలల పొడిగింపును కోరింది. అయితే మంత్రిత్వ శాఖ దీన్ని అనుమతించలేదు. ఇండిగో సంస్థకు ఆగస్టు 31 వరకు మూడు నెలల పొడిగింపును మాత్రమే ఇచ్చామని తెలిపింది.

విరామం

= = = = = = = = = = = = = = = = = = = = =

ఉగ్రవాదాన్ని నిర్మూలించే విషయంలో  భారతదేశం తన  నిబద్ధతను చాటుకునే ప్రయత్నంలో భాగంగా  ప్రపంచ దేశాలలో 7 అఖిల పక్ష ఎంపీల బృందాలతో పర్యటిస్తోంది.  ఇందులో భాగంగా ప్రస్తుతం కొలంబియాలో పర్యటిస్తున్న కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ నేతృత్వంలోని అఖిల పక్ష బృందం  కొలంబియాకు చెందిన విదేశీ వ్యవహారాల ఉప మంత్రి రోసా యొలండా విల్లావికెన్సియోతో సమావేశం అయింది. ఈ సందర్భంగా పాకిస్థాన్ ఉగ్రవాద తీరుని వారికి వివరిస్తూ…

(వాయిస్ 30 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = =

అమెరికా పర్యటనలో భాగంగా భారత విదేశీ కార్యదర్శి విక్రమ్ మిస్రి వాషింగ్టన్ లో ఈరోజు ఉప విదేశ విదేశాంగ మంత్రికి క్రిస్టోఫర్ లాండౌతో సమావేశమయ్యారు. ఇరు పక్షాలు ద్వైపాక్షిక అజెండాలోని అన్ని అంశాలను సమీక్షించారు. సాంకేతికత, ప్రతిభ అన్నవి 21వ శతాబ్దంలో భారత-అమెరికా భాగస్వామ్యాన్ని రూపొందించే కీలక విషయాలుగా ఉన్నాయని ఈ సమావేశంలో పేర్కొన్నారు. అదే విధంగా అమెరికా పరిపాలనకు చెందిన ఉన్నత అధికారులతో సైతం భారత విదేశీ కార్యదర్శి విక్రమ్ మిస్రి కీలక  చర్చలు జరిపారని అధికార వర్గాలు వెల్లడించాయి.

= = = = = = = = = = = = = = = = = = = = =

రేపటి నుంచి  దేశవ్యాప్తంగా 'సేవా సే సీకెన్' పేరుతో ఒక జాతీయ ప్రచారాన్ని కేంద్ర  యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ జన ఔషధి కేంద్రంతో కలసి నిర్వహిస్తోంది.  జూన్ 15వ తేదీ వరకూ సాగే ఈ ప్రచార కార్యక్రమంలో “పని చేయండి.. నేర్చుకోండి..” అన్న నినాదంతో యువతని ప్రోత్సహించనుంది. దేశ వ్యాప్తంగా ప్రతి జిల్లాలో 5 జన ఔషధి కేంద్రాల్లో అయిదురుగు యువ స్వచ్ఛంద సేవకులను ఈ ప్రచారం ద్వారా ప్రోత్సహించనుంది. కాగా, జన ఔషధి కేంద్రాలు భారతదేశ ప్రజలకు సౌకర్యవంతమైన, నాణ్యమైన సాధారణ ఔషధాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. వాటి గురించి మరింత సమాచారం యువత ద్వారా ప్రజలకు అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యంగా ఉంది.

= = = = = = = = = = = = = = = = = = = = =

నైరుతి రుతుపవనాల ప్రభావంతో  దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో జనజీవనం అస్తవ్యస్తమైంది. అసోం, మిజోరం, కేరళ, కర్ణాటక, మహారాష్ట్రలోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైందని భారత వాతావరణ శాఖ ఐఎండీ తెలిపింది. అలాగే అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, నాగాలాండ్, త్రిపుర, బెంగాల్ సహా కొన్నిప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఈశాన్య రాష్ట్రాల్లో 20 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. మరో వైపు కేరళలోని అనేక జిల్లాల్లో విస్తారంగా కురుస్తున్నాయి. అలాగే, కర్ణాటక, మహారాష్ట్ర సహా జమ్మూకశ్మీర్‌లో పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి.

= = = = = = = = = = = = = = = = = = = = =

ఢిల్లీ ప్రభుత్వం వంద రోజుల పాలనలో ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని అనేక కీలక  నిర్ణయాలు తీసుకుందని ముఖ్యమంత్రి రేఖ గుప్తా చెప్పారు. ఢిల్లీలో ఈ రోజు భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని ఢిల్లీ ప్రభుత్వం వంద రోజుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా, 100 రోజులలో  ఢిల్లీ ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలలో కూడిన నివేదికను ముఖ్యమంత్రి విడుదల చేశారు.

= = = = = = = = = = = = = = = = = = = = =
= = = = = = = = = = = = = = = = = = = = =